ప్రజాశక్తి
సోమవారం 9 సెప్టెంబర్ 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

వణికిస్తున్న వర్షాలు

సింగ్‌నగర్‌లో రోడ్లపై నీరు

- ఉమ్మడి కృష్ణాపై వాయుగుండం ప్రభావం
- మునేరుకు వరద ఉధృతి
- రియల్టర్ గల్లంతు
- ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద

వర్షాలు, వరదలతో ఇప్పడిప్పడే తేరుకుంటున్న ఉమ్మడి కృష్ణాజిల్లా వాసులు వణికిపోతున్నారు. వాయుగుండం ప్రభావంతో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పడంతో జిల్లా వాసులు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి శనివారం సాయంత్రం వరకు వర్షం పడుతూనే ఉంది. బుడమేరుకు వరద ఉధృతి ఇంకా తగ్గలేదు. గన్నవరం మండలం కేసరపల్లి వద్ద ఏలూరు కాలువకు గండి పడింది. కలిదిండి ఫణికృష్ణ తన కారులో మచిలీపట్నం వస్తుండగా గన్నవరం నుంచి కంకిపాడు వెళ్లే ప్రధాన రహదారిపై పొంగిపొర్లుతున్న బుడమేరులో కొట్టుకుపోయాడు. మరో పక్క ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో మున్నేరు ఉగ్రరూపం దాల్చింది. మున్నేరు పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. కృష్ణానదికి వరద ప్రవాహం పెరగడంతో ప్రకాశం బ్యారేజీకి ఉన్న 70 గేట్లను ఎత్తి ఆదివారం రాత్రి పది గంటలకు 4,68,922 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

కేసరపల్లి వద్ద బుడమేరులో కొట్టుకుపోతున్న కారు

లింగాల వద్ద మునేరు ఉధృతి

'కృష్ణా'ను ముంచెత్తుతున్న వరద

- కేసరపల్లి వద్ద భారీ గండి
- 42 గ్రామాల్లో ఇళ్లు, పంటలు నీటిమునక
- ఎనిమిది రోజులుగా ఎన్‌హెచ్ 216పై రాకపోకలు బంద్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లాలో బుడమేరు వరద ఉధృతి కొనసాగుతోంది. గన్నవరం మండలం కేసరనేనిపాలెం వద్ద ఏలూరు కాలువకు భారీ గండి పండింది. ఆదివారం ఇక్కడ 50 మీటర్లకుపైగా కట్ట కోతకు గురైంది. పరివాహక ప్రాంతంలోని ఐదు మండలాల్లోని 42 గ్రామాల్లోని ఇళ్లు, వేలాది ఎకరాల్లోని పంట పొలాలు నీట ముంపులోనే ఉన్నాయి. జాతీయ రహదారి 216పై ఎనిమిది రోజులైనా రాకపోకలు పునరుద్ధరించబడలేదు.

గన్నవరం మండలంలోని కేసరపల్లితో పాటు జక్కులనెక్కలం, అర్జంపూడి, సావారుగూడెం, బూతుమిల్లిపాడు, కంకిపాడు

వాంబేకాలనీలో ముంపు బాధితులు

ముంపులోనే పల్లపు ప్రాంతాలు

- 13 పునరావాస శిబిరాల్లో 1500 మంది
- ఇళ్లు, సామాగ్రి శుభ్రతకు వరద నీరే దిక్కు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ

బుడమేరు వరద ముంపు విజయవాడ నగరాన్ని పూర్తిగా వీడలేదు. నగరంలోని పల్లపు ప్రాంతాల్లో రోడ్లు, ఇళ్లు ఎనిమిదో రోజూ ముంపులోనే ఉన్నాయి. కండ్రిక, వాంబేకాలనీ, పాత రాజేశ్వరిపేట, ప్రకాష్‌నగర్, ఉడాకాలనీ, రాజీవ్‌నగర్, పైపులరోడ్డు శాంతినగర్.

వన్‌టౌన్ ఊర్మిళనగర్, కబేళా, మిల్క్ ప్రాజెక్టు పల్లపు ప్రాంతాల్లో 22 వేల ఇళ్లల్లో నీరు నిలిచి ఉందని అంచనా. సింగ్‌నగర్ డాబాకొట్టు సెంటర్, పైపులరోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రధాన రోడ్లపై చేరిన నీరు తగ్గింది. పలు అంతర్గత రోడ్లలపై నీరు నిలిచి ఉంది. నీరు తగ్గినా ఇళ్లల్లో వంట చేసుకునే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో (మిగతా 2లో)

మండలం ఉప్పులూరు, తెన్నేరు, మంతెన, ఉంగుటూరు మండలం లంకపల్లి, కొయ్యగూరపాడు, ఆముదాలపల్లి, ఎలుకపాడు, వెల్దిపాడు, ఓంట్రంపాడు, వేంపాడు, ఆత్కూరులోని జగనన్నకాలనీలో గృహాలతో పాటు ఉంగుటూరు, పొణుకుమాడు, ఆనందపురం, గారపాడు, తరిగొప్పల, వెంకట్రామపురం, నందివాడ చేదుర్తిపాడు, వద్దులమెరక, చినలింగాల, పెదలింగాల, పాత రామాపురం, కొత్త రామాపురం, (మిగతా 2లో)

బాధితులకు ఆపన్నహస్తం

- వరద ప్రాంతాల్లో ప్రజా సంఘాల శ్రమదానం
- సిపిఎం ఆధ్వర్యాన వైద్య సేవలు, ఆహారం పంపిణీ

నేటి నుంచి బీమా క్లెయిమ్‌ల పరిష్కారం

- ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా సేవలు
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-విజయవాడ

భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 9వ తేదీ నుంచి ఈ కేంద్రం ద్వారా సేవలు పొందొచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం నుంచి ఫెసిలిటేషన్ కేంద్రం సేవలందిస్తుందని.. చాలా తేలిగ్గా ఎలాంటి ఇబ్బంది లేకుండా క్లెయిమ్‌ల నమోదుకు, క్లెయిమ్‌ల అసెస్‌మెంట్ కోసం సర్వేయర్ నియామకానికి, క్లెయిమ్ ఫారాలను సమర్పించేందుకు, అక్కడికక్కడే క్లెయిమ్‌ల పరిష్కారంతో పాటు సమర్థవంతమైన ఫాలో-అప్ కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. బీమా కంపెనీల ప్రతినిధులు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని.. బాధితులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఈ ప్రత్యేక సేవలను సోమవారం నుంచి (మిగతా 2లో)

ఆర్‌టిసిపై వరద ప్రభావం

- రూ.4 కోట్ల ఆదాయానికి గండి
- వంద సర్వీసులు రద్దు
- ప్రజాశక్తితో ఆర్‌ఎం డివై దానం

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లాలో ఎపిఎస్‌ఆర్‌టిసిపై వరద ప్రభావం తీవ్రంగా పడింది. వివిధ రూపాల్లో పెద్ద ఎత్తున సంస్థ నష్టాలను చవిచూసింది. వరద ప్రభావంతో కొన్ని రూట్లలో సర్వీసులు రద్దు కాగా మరికొన్ని రూట్లలో అడపా దడపా తిరిగాయి. గడిచిన ఎనిమిది రోజుల వ్యవధిలోనే రూ.4 కోట్ల

వరకు ఆదాయం కోల్పోయినట్లు అధికారులు వివరిస్తున్నారు. ఇంకా వివిధ రూపాల్లో సంస్థకు నష్టం జరిగినట్లు ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారులు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఎం డివై దానం 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: ఎన్‌టిఆర్ జిల్లాలో వరదల కారణంగా ఆర్‌టిసి ఎంత ఆదాయం కోల్పోయింది?

గడిచిన ఈ ఎనిమిది రోజుల వ్యవధిలో వరద ప్రభావం ఆర్టీసిపై తీవ్రంగా పడింది. ఈ నెల 1వ తేదీ నుంచి నేటి వరకు ఆర్టీసికి రావాల్సిన రూ.4 కోట్ల ఆదాయం పడిపోయింది. విజయవాడలోని విద్యాధరపురం, రూరల్ విబ్రహీంపట్నం డిపోల్లోని గ్యాస్, డీజిల్ ప్లాంట్‌లో నాలుగు అడుగుల మేర నీరు ఇంకా నిలిచి ఉంది. వాటర్ మొత్తం బయటకు పంపించిన తరువాత ఈ రెండు ప్రాంతాల్లోఎంత నష్టం అనేది అధికారులు అంచనాకు వస్తారు. అప్పటి వరకు ఎంత నష్టం అనేది స్పష్టంగా చెప్పలేం. వరదల్లో చిక్కుకొని కొన్ని వాహనాలు దెబ్బతిన్నాయి. ఇంజన్లలోకి నీరు చేరి దెబ్బతిన్నాయి. ఇటువంటి వాహనాలను నిలిపివేశాం. వర్షాలు ఆగిపోయిన తరువాత ఇటువంటి వాహనాలను మరమ్మతులు చేయించాల్సి ఉంటుంది.

ప్రశ్న: వరదల కారణంగా ఎన్ని సర్వీసులను రద్దు చేశారు?

వాగులు, చప్టాలపై ప్రమాదకర స్థాయిలో వరద నీరు (మిగతా 2లో)

కష్టాల్లోనే బుడమేరు బాధితులు

- రోజువారీ ఉపాధి కోల్పోయి కార్మికులు, వృత్తిదారుల అవస్థలు
- భారీగా దెబ్బతిన్న ఎలక్ట్రికల్ వస్తువులు, ద్విచక్ర వాహనాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ

బుడమేరు వరద కష్టాలు అన్ని ఇన్నీ కాదు. వరద, భారీ వర్షాలకు పది రోజులుగా ఉపాధి కోల్పోవడంతో చిల్లిగవ్వ చేతిలో లేక వేలాది కార్మికులు, చేతి వృత్తిదారుల కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయి. రోజువారీ కడుపు నింపుకోవడానికి ప్రభుత్వ, దాతల సాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోపక్క రెక్కల కష్టంతో కూడపెట్టుకున్న వేలాది రూపాయల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఎందుకూ పనికిరాకుండా పోవడం వారిని ఆవేదనకు గురి చేస్తోంది. నీట మునిగిన ద్విచక్రవాహనాలు మరమ్మతులకు వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోందని వాపోతున్నారు.

పైపులరోడ్డు శాంతినగర్‌లో వాసపల్లి ఈశ్వరరావు కుటుంబం ఒక చిన్న ఇంటిలో అద్దెకు ఉంటోంది. భార్యా, భర్తలు రోజు వారీ కూలి పనులకు వెళ్లి నెల వారీ అద్దె చెల్లిస్తారు. కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నారు. ఇల్లు మునిగిపోవడంతో బియ్యం, ఉప్పు, పప్పు తదితర నిత్యావసరాలన్నీ పాడైపోయాయి. అప్పో సొప్పో చేసి కొన్న ఫ్రిజ్, టివి మంచం, పరుపు నీటిలో నాని పనికిరాకుండా పోయాయి. వీటి విలువ రూ.35 వేలు ఉంటుంది. వర్షాలు, వరదలకు పది రోజులుగా పనులు లేవు. ఎప్పటికి తిరిగి పనులు దొరుకుతాయో తెలియని పరిస్థితి. కనీసం ఇంట్లోకి అవసరమైన మంచం, బెడ్ షీట్లు కొనుగోలు చేసి, టివి, ఫ్రిజ్ మరమ్మతులు చేయించాలన్నా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈశ్వరరావు వాపోతున్నారు. ఈ కాలనీలో క్షౌర వృత్తిపై ఆధారపడిన ఎస్.కుమార స్వామి పది రోజులుగా దుకాణం తెరవడం లేదు. మరో వారం వరకు తెరిచే పరిస్థితి లేదు. వరద కారణంగా రూ.50 వేల వరకు ఎలక్ట్రానిక్, గృహోపకరణ వస్తువులు పాడైపోయి నష్టపోయారు. ఇంటి అద్దె, దుకాణ అద్దె చెల్లించడానికి, గృహోపకరణాలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. వీరిద్దరి పరిస్థితి మాత్రమే కాదు.. సింగ్‌నగర్, పైపులరోడ్డు, పాయకాపురం, రాజేశ్వరిపేట, జక్కంపూడి వైఎస్సార్ కాలనీ, రాజీవ్‌నగర్‌తో పాటు పలు ముంపు ప్రాంతాల్లో అత్యధికులు రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. వరద దెబ్బకు వీరందరి జీవనం అస్తవ్యస్తం అయింది. తమ కుటుంబాలు కుదుటపడేలా ప్రభుత్వం సాయం అందించాలని కోరుతున్నారు.

వరద దెబ్బకు వేలాది ద్విచక్రవాహనాలు నీట మునిగాయి. ఈ వాహనాలు స్టార్ట్ అవ్వడం లేదు. వరద తగ్గడంతో ఈ వాహనాలన్నిటిని మెకానిక్ షెడ్ల వద్దకు మరమ్మతులకు తీసుకువస్తున్నారు. నగరంలోని మెకాయిక్ షాపులన్నీ ద్విచక్రవాహనాలతో నిండిపోయాయి. నీట మునిగిన వాహనాలకు ఇంజనాయిల్, ఇంజనాయిల్ ఫిల్టర్, ఎయిర్ ఫిల్టర్, పవర్ కాయిల్స్, ప్లగ్‌లు మార్చాల్సి వస్తోంది. ఒక్కో వాహనానికి తక్కువగా రూ.1200, ఎక్కువగా 2,500 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ సమీపంలోని శ్రీ లక్ష్మీ గణపతి మెకానిక్ షాపు యజమాని రవి చెప్పారు. షాపుకు తీసుకువస్తున్న వాహనాలన్నిటిని మరమ్మతులు చేసే పరిస్థితి లేక చాలా మందిని తిప్పి పంపుతున్నట్లు చెప్పారు.

ప్రతి రైతునూ ఆదుకుంటాం

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: వరదల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. మచిలీపట్నం మండలం రుద్రవరం, గుండు పాలెం, చిన్నాపురం, నెలకుర్రు, భోగిరెడ్డి పల్లి గ్రామాల పరిధిలో అధిక వర్షాలకు ముంపుకు గురైన పంట పొలాలను ఆదివారం మంత్రి పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షాల కారణంగా వరి పొలాలు ముంపుకు గురై కొన్నిచోట్ల వారం రోజులుగా నీటిలోనే నానుతున్నాయని,ఆదుకోవాలని రైతులు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా వ్యవసాయ, ఆక్వా రంగాలకు బాగా నష్టం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కాలువలు డ్రైన్ల నిర్వహణ చేపట్టలేదన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మించాక ఇంతటి వరద ఉధృతి గతంలో ఎప్పుడు రాలేదని అన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో పంట నష్టం పరిశీలించారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల పదో తేదీలోగా ఎన్యుమరేషన్ నిర్వహించి, పంట నష్టం అంచనాలు రూపొందించాలని వ్యవసాయ సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి 16 వరకు గ్రామసభల ద్వారా సోషల్ ఆడిట్ నిర్వహించి, ఈ నెల 18న తుది జాబితా ప్రకటిస్తారని అన్నారు. ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా పంట నష్టం జరిగిన ప్రతి రైతును ఆదుకోవాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి పథకాల కింద రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి రామకృష్ణ, మాజీ ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, కుంచె నాని, బందరు ఆర్‌డిఒ ఎం.వాణి, తహశీల్దారు మధుసూదన్‌రావు, మండల వ్యవసాయాధికారి హారిక పాల్గొన్నారు.

మళ్లీ బ్యారేజీకి వరద ఉధృతి

ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 4,68,922 క్యూసెక్కులు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి పెరిగింది. ఆదివారం రాత్రి 10 గంటలకు బ్యారేజి వద్ద ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 4,68,922 క్యూసెక్కులుగా ఉంది. దీనిలో 4,68,720 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. బ్యారేజికి చెందిన మొత్తం 70 గేట్లను పూర్తిగా ఎత్తివేసి వరద నీటిని దిగువకు వదులుతున్నారు. కాల్వలకు 202 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 13.3 అడుగల మేర నీటిమట్టం ఉంది.

ఎసిఎ అధ్యక్షునిగా ఎంపి చిన్ని ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ: ఎసిఎ అధ్యక్షునిగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేశినేని శివనాథ్ ప్యానల్ ఎన్నికైనట్లు ఆర్ఓ నిమ్మగడ్డ రమేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభపరిణామన్నారు. తొలి నిర్ణయంగా సిఎం సహాయనిధికి రూ.కోటి విరాళం అందజేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో క్రికెట్‌కు వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు విశాఖ ఒక్కటే అంతర్జాతీయ మ్యాచ్‌లకు వేదికగా ఉందని, మంగళగిరి, కడపలోనూ అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

'కృష్ణా'ను ముంచెత్తుతున్న వరద

వెన్ననపూడి, కుదరవల్లి, అరిపిరాల, పోలాసివానిపాలెం, ఇలపర్రు, పెదవిరివాడ, గండేపూడి, దండిగానిపూడి, పోణుకుమాడు, శంకరంపాడు, పెదపారుపూడి మండలంలో మోపర్రు, వింజరంపాడు, దోసపాడు, సోమవరప్పాడు, వెంట్రప్రగడ గ్రామాల్లోని గృహాలు, వేలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. ఈ ఐదు మండలాల్లో 15 వేల ఎకరాల్లో పంటలు ఎనిమిది రోజులుగా నీట మునిగి ఉన్నాయి. నందివాడ మండలంలో 20 వేల ఎకరాల్లో చేపలు, రొయ్యల చెరువులు నీట మునగడంతో భారీ నష్టం వాటిల్లింది.

జాతీయ రహదారిపై రాకపోకలు నిల్

మచిలీపట్నం -హనుమాన్‌జంక్షన్- నూజివీడు జాతీయ రహదారి 216పై ఎనిమిది రోజులైనా రాకపోకలు పునరుద్ధరించబడలేదు. నందివాడ మండలం పుట్టగుంట వద్ద బుడమేరుపై ఉన్న లోలెవెల్ వంతెన ముంపుకు గురవ్వడంతో ఈ రోడ్డులో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రోడ్డులో వెళ్లాల్సిన ప్రయాణ, రవాణా వాహనాలు విజయవాడ మీదుగా తిరిగి రావాల్సి వస్తోంది.

కృష్ణాలో సగటున 18.1 మిమీ వర్షపాతం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కృష్ణాజిల్లాలోని 23 మండలాల్లో వర్షం కురిసింది. శనివారం ఉదయం 8.30 గంటల నుంచి ఆదివారం రాత్రి 8.30 గంటల వరకు మొత్తం 452.6 మిల్లీమీటర్ల, జిల్లా వ్యాప్తంగా 25 మండలాల్లో సగటున 18.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గన్నవరంలో 42.4 మిల్లీ మీటర్లు, పెనమలూరులో 42.2, మొవ్వలో 38.0, బాపులపాడులో 34.2, పామర్రులో 31.2, వుయ్యూరులో 28.6, కంకిపాడులో 28.0, పమిడిముక్కలలో 26.8, తోట్లవల్లూరులో 25.8, ఘంటసాలలో 19.6, మచిలీపట్నంలో 16.8, ఉంగుటూరులో 16.2, పెదపారుపూడిలో 15.8, నందివాడలో 14.2, గుడ్లవల్లేరులో 11.6, గుడివాడలో 11.2, గూడూరులో 10.2, చల్లపల్లిలో 9.2, అవనిగడ్డలో 8.2, మోపిదేవి 7.0, పెడన 6.2, నాగాయలంకలో 5.8, కోడూరులో అత్యల్పంగా 3.4 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది.

25 మండలాల్లో పంటలకు నష్టం

భారీ వర్షాలు, కృష్ణా, బుడమేరు పరివాహక ప్రాంతాల్లో వరదలకు నష్టాలు భారీగా పెరుగుతున్నాయి. 25 మండలాల్లోని 410 గ్రామాల్లో వ్యవసాయ పంటలు 41,542 హెక్టార్లలో, ఉద్యాన పంటలకు 18 మండలాల్లోని 178 గ్రామాల్లో 4078 హెక్టార్లు నష్టపోయినట్లు ప్రాథమిక అంచనా. పక్కా, కచ్చా గృహాలు 932 దెబ్బతిన్నాయి. పశువులు 23, గొర్రెలు 54, ఫౌల్ట్రీ కోళ్లు 922 మృతిచెందాయి.

ఆర్‌టిసిపై వరద ప్రభావం

ప్రవహిస్తుండటం, అలాగే సింగ్‌నగర్, ఇతర ప్రాంతాల్లో పెద్దఎత్తున రహదారిపై నీరు నిలిచి ఉండటం, రాకపోకలకు తీవ్ర ఆటంకం కారణంగా విజయవాడ సిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా సుమారు వంద సర్వీసులను ఈ ఎనిమిది రోజుల్లో రద్దు చేయడం జరిగింది. అత్యధికంగా విజయవాడ నగరంలోనే తిరగకుండా సర్వీసులు ఆగిపోయాయి. ఈ నెల 1 నుంచి సర్వీసులు ఆగాయి.

ప్రశ్న: ఆర్‌టిసికి రోజుకు రాబడి ఎంత? రోజుకు ఎంత వరకు నష్టం వాటిల్లింది?

మొత్తంగా జిల్లాలో రోజుకు రూ.1.20 కోట్ల రాబడి వస్తుంది. కానీ ఈ వరదల కారణంగా రోజుకు సగటున రూ. 50 లక్షల నుంచి 60 లక్షల వరకు ఆదాయానికి గండిపడింది.

ప్రశ్న: జిల్లాలో సర్వీసులెన్ని? ముఖ్యంగా విజయవాడ నగరంలో ఎన్ని?

ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 820 సర్వీసులు ఉన్నాయి. వీటిల్లో అధికంగా 500 సర్వీసులు విజయవాడ నగర పరిధిలో తిరుగుతున్నాయి.

ప్రశ్న: సింగ్‌నగర్ ఏరియాకు ఎన్ని సర్వీసులను ఉచితంగా నడుపుతున్నారు?

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం వరద ప్రభావిత ప్రాంతం అయిన సింగ్‌నగర్ ఏరియాలోని వరద బాధితులకు ఉచిత ప్రయాణం కల్పించిన దానిలో భాగంగా 20 సర్వీసులను నడుపుతున్నాం.

నేటి నుంచి బీమా క్లెయిమ్‌ల పరిష్కారం

ఉపయోగించుకోవాలని కలెక్టర్ సజన సూచించారు. చోళ ఎంఎస్, బజాజ్ అలియాన్జ్, ఇఫ్కో - టోకియో, జ్యూరిచ్ కోటాక్, రాయల్ సుందరం, ఐసిఐసిఐ లాంబార్డ్, టాటా - ఏఐజీ, లిబర్టీ, మాగ్మా హెచ్ డీ ఐ, శ్రీరామ్, నేషనల్ ఇన్సూరెన్స్, ది ఓరియంటల్, నవీ, న్యూ ఇండియా, గో డిజిట్, యునైటెడ్ ఇండియా, హెచ్డీఎఫ్సీ ఎర్గో, యూనివర్సల్ సోంపో, ఎస్ బీ ఐ, జూనో, రిలయెన్స్, ఏసీకేవో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు విజయవాడ సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో కూడా సేవలందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. ముంపు ప్రాంతాలకు చెందిన బాధితులు క్లెయిమ్ ల పరిష్కారం కోసం సంప్రదించవచ్చునని జిల్లా కలెక్టర్ సూచించారు. వెంటనే క్లెయిమ్ నమోదు చేసుకునేందుకు బీమా కంపెనీలను ఆయా కంపెనీలకు సంబంధించి ఈ కింది వాట్సాప్, టోల్‌ఫ్రీ నంబరు, ఈ-మెయిల్, వైబ్‌సైట్ ద్వారా కూడా నేరుగా సంప్రదించొచ్చని తెలిపారు.

ముంపులోనే పల్లపు ప్రాంతాలు

నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో 13 పునరావాస శిబిరాలను కొనసాగిస్తున్నారు. 1500 మంది తలదాచుకుంటున్నారు. అత్యధికులు బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో తలదాచుకుంటున్నారు.

వరద నీరే దిక్కు...

వరద ముంపు నుంచి బయటపడిన గృహాలను వరుస క్రమంలో అగ్నిమాపక ఇంజన్ల ద్వారా శుభ్రపరుస్తున్నారు. ఒక్కో ఇంట్లో చేరిన బురదను కడగడానికి గంటన్నరకుపైగా సమయం పడుతోంది. వేలాది ఇళ్లను శుభ్రపరచడానికి మరో వారం రోజులకుపైగా సమయం పట్టే పరిస్థితి నెలకొంది. ప్రాథమికంగా తలదాచుకోవడానికి వీలుగా ఇళ్లు కడగడం, దుస్తులు ఉతకడం, గృహోపకరణాలను శుభ్రపరచడానికి వరద బాధితులు ప్రయత్నిస్తున్నారు. కుళాయి నీరు అందుబాటులో లేకపోవడంతో వరదకు వచ్చిన బురద నీటితోనే వస్తువులను కొందరు శుభ్రపరుచుకుంటున్నారు. మరోపక్క శనివారం రాత్రి సింగ్‌నగర్ కష్ణ హోటల్ సెంటర్లోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఐదు షాపుల షట్టర్లు దొంగలు బద్దలు కొట్టి సామాగ్రి దొంగిలించడానికి విఫలయత్నం చేశారు.

తగ్గని వరద ముంపు

గన్నవరం మండలంలో వ్యక్తిని కాపాడుతున్న సిఐ

- నీటిలోనే పంట పొలాలు, ఇళ్లు
- కేసరపల్లిలో ఏలూరు కాల్వకు గండి
- కంకిపాడు వద్ద బుడమేరులో వ్యక్తి గల్లంతు
- సిపిఎం ఆధ్వర్యంలో పలుచోట్ల బాధితులకు నిత్యావసరాలు అందజేత
- దివిసీమకు కృష్ణానది వరద ముప్పు

గుడ్లవల్లేరు మండలంలో నీటమునిగిన పొలాలు

ప్రజాశక్తి-గన్నవరం : ఎగువ నుంచి వరదనీరు బుడమేరులో కలుస్తుండటంతో ఉధృతి తగ్గకుండా ప్రవహిస్తోంది. బుడమేరు పరి వాహక ప్రాంతాలైన ముస్తాబాద్, సావరగూడెం, కేసరపల్లి, జక్కుల నెక్కలం గ్రామాలను వరద నీరు చుట్టుముట్టింది. పలు కాలనీలు, నివాసాలు, పంట పొలాల్లో వరదనీరు చేరింది. ఇళ్లల్లో నుంచి ప్రధాన గ్రామాల్లోకి రావాలంటే ఆయా ప్రాంతాల వానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే ఉప్పలూరు-గన్నవరం ప్రధాన రహదారిపై కేసరపల్లి వద్ద వరదనీరు ఉదతంగా దిగువకు పరవళ్ళ తొక్కు తోంది. దీంతో కేసరపల్లి వద్ద వాహనాల రాకపోక లను దారి మళ్లించారు. గన్నవరం వైపు వెళ్లే వాహనాలను ఉప్పలూరు ప్రధాన సెంటరు, వేల్పూరు మీదుగా గూడవల్లి రోడ్డు గుండా జాతీయ రహదారికి తరలి స్తున్నారు. బుడమేరు చీమల వాగు పొంగిపొర్లుతోంది. పొలాలు కనుచూపు మేర చెరువులను తలపిస్తున్నాయి. కుళ్లిపోతున్న పంటలు వరి, చెరకు, పత్తి, మిర్చి, పంటలు నాలుగు రోజులుపైగా నీటి ముంపులో ఉం డటంతో ఏ పంట చూసిన కుళ్లిపోతున్నాయి. వరి పంట పాచిపట్టి దెబ్బతింది. మండలంలోని ముస్తాబాద, పురుషోత్తప ట్నం, సావరగూడెం గ్రామాల్లో వరద ఉధృతి పెరిగింది.

బుడమేరులో వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి-గన్నవరం/కంకిపాడు : గన్నవరం నుండి కంకిపాడు వెళ్ళే ప్రధాన రహదారి పొంగిపొర్లుతున్న బుడ మేరులోని కొట్టుకుపోయిన కలిదిండి ఫణికృష్ణ కోసం రెస్క్యూ టీం పడవల్లో గాలిస్తోంది. గుడివాడ ఆర్డిఓ పద్మావతి, గన్నవరం తహసిల్దార్ శివయ్య, సీఐ బి. వి. శివ ప్రసాద్, ఎస్సై శివ ప్రసాద్‌లు పర్యవేక్షిస్తున్నారు. నీటిలో కొట్టుకు పోయి చెట్టుకు పట్టిన కారును గుర్తించారు. వరద ముప్పు భారీగా పెరగడంతో వెతకడం కష్టంగా మారింది. సంఘ టన స్థలానికి గన్నవరం పోలీసులు, ఫణి కుటుంబ సభ్యులు చేరుకున్నారు. హైదరాబాదు నుండి స్వగ్రామం మచిలీపట్నం వస్తూ ఉండగా రాత్రి వేళలో ఈ సంఘటన జరిగింది. ఇదిలా ఉండగా యాక్టివా బండిపై వరద నీటి లో దూసుకు వెళు తున్న ఓ యువకుడ్ని గన్నవరం సిఐ శివప్రసాద్ పట్టుకుని నీటిలో కొట్టుకుపోకుండా కాపాడారు.

వరదలో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన తహసీల్దార్ : ఆరు రోజుల నుండి కేసర పల్లి దగ్గర బుడమేరు వరదలో చిక్కుకు పోయి ప్రాణాలతో పోరాడుతున్న ప్రభు అనే మూగ వ్యక్తిని గన్నవరం తహసీల్దార్ శివయ్య కాపాడారు. ఆదివారం కేసరపల్లి గ్రామ రైతు ఒకరు నీటిలో చెట్టును పట్టుకొని వేలాడుతున్న అతనిని దూరం నుండి చూసి తహసిల్దార్ కు ఫోన్ చేశారు. ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా పడవలో రెస్క్యూ టీం ను పంపి ప్రాణాలు కాపాడినట్లు ఆయన మీడియాకు తెలిపారు.

అలాగే గన్నవరం మండలం కేసరపల్లి బుడమేరు వల్ల నీట మునిగిన ముంపు పొలాలను గుడివాడ ఆర్డిఓ పద్మావతి పడవపై ప్రయాణించి కళ్లారా చూశారు. రైతుల రెక్కల కష్టం నీటిపాలు కావడం చూసి చలించిపోయారు.

ఏలూరు కాల్వకు గండి

గన్నవరం మండలం కేసరపల్లి జగనన్న కాలనీకి సమీపంలో ఏలూరు కాలువకు బారీ గండి పడింది. ఈ నీటి ప్రవాహంతో జగనన్న కాలనీతో పాటు రెండు వేల ఎకరాల్లో వరి పైరు మునిగిపోయి పాడైపోయింది. ఈ గండిని పూడ్చి తమను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

హనుమాన్ జంక్షన్ నుండి గుడివాడ వెళ్లే రోడ్డుపై పుట్టగుంట వద్ద నాలుగు అడుగుల ఎత్తున బడమేరు ప్రవహిస్తోందని, అందువల్ల వాహన దారులు ఎవరు అటువైపు వెళ్ళొద్దని హనుమాన్ జంక్షన్ సిఐ సత్యనారాయణ హెచ్చరించారు.

వరద బాధితులకు సహాయార్థం గన్నవరం టిజివిఎస్ కల్చరల్ అసోసియేషన్ క్లబ్ రాయ్‌నగర్ ఆద్వర్యంతో సియం రిలీఫ్ ఫౌండ్ కు లక్ష రూపాయలు చెక్కును సియం చంద్రబాబు నాయుడుకు విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. అలాగే బాపుల పాడు మండలం రంగన్నగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిదులు, గ్రామస్తులు శనివారం రంగయ్య అప్పారావు పేట గ్రామంలో వరద బాధితుల శిబిరంలో ఉన్న వందమందికి పూర్తి స్థాయిలో భోజన ఏర్పాట్లు చేశారు. సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు, రంగయ్య అప్పారావుపేట సర్పంచ్ కాకొల్లు అన్నామణి పాల్గొన్నారు.

వరద బాధితులకు దుస్తుల సేకరణ

బాపులపాడు మండలంలోని బండారు గూడెం గ్రామంలో ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు దుస్తులు సేకరించి గన్నవరం సిపిఎం కార్యాలయంలో అందజేశారు. బర్రె లెనిన్, బోకినాల రాము పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వడ్లమన్నాడు మురుగు కాలువ పరిధి లోని ప్రాంతంలోని పంట భూములన్ని పూర్తిగా నీటి మునిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వడ్లమన్నాడు మురుగు కాలువ రైల్వే వంతెన దగ్గర గుర్రపు డెక్క తుడు, విపరీతముగా పట్టి అడ్డంకిగా ఉన్నది.నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న గుర్రపు డెక్కను తొలగించాలని రైతులు కోరుతున్నారు.అలాగే మండలం లోని వడ్లమన్నాడు డ్రైనేజీని ఆదివారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, గుడివాడ నియోజకవర్గ శాసన సభ్యులు వెనిగండ్ల రాముతో కలిసి పరిశీలించారు. అనంతరం కౌతవరం గ్రామంలోని మెయిన్ స్కూల్లో నిర్వ హిస్తున్న పునరావాస కేంద్రాన్ని సంద ర్శించారు.

నందివాడ మండలం లోని వివిధ గ్రామాల వరద బాధితులు గుడివాడ వికెఆర్ కాలేజీలోని పునరావాస కేంద్రాల్లో ఉంటున్న 350 మంది వెజిటేబుల్ బిర్యాని, చీరలను పెంజెంద్ర జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : పెనమలూరు మండలం పెద్దపులిపాక, యనమల కుదురులలో ముం పు గ్రామాలను పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ చైతన్య పరిశీలించారు. పెనమలూరు నియోజకవర్గం శాసనస భ్యులు బోడే ప్రసాద్, అనుమోలు ప్రభాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : కష్ణానదికి వరదలతో పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న మండల పరిధిలోని పాత ఎడ్ల లంక, పులిగడ్డ, పల్లిపాలెం, రేగులంక, ఓసుమట్ల, దక్షిణ చిరువోలు లంక గ్రామాలకు చెందిన బాధితులకు ఎన్నారై బొబ్బ గోవర్ధన్ ఆర్థిక సహకారంతో భోజనం ఏర్పాటు చేశారు ఆదివారం బాధితులను పరామర్శిం చేందుకు వచ్చిన మచిలీపట్నం మాజీ ఎంపీ టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా బాధితులకు భోజనం అందజేశారు. యువ నాయకులు మండలి వెంకట్రామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు పాల్గొన్నారు.అలాగే కృష్ణానదికి వచ్చిన వరదలతో అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న పులిగడ్డ పల్లెపాలెం రేగులంక బాధితులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అల్పాహారం అందజేశారు.

అలాగే వరదల వల్ల పుస్తకాలు, దుస్తులు కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలిన పులిగడ్డ కు చెందిన జడ్ల పవిత్ర, ఆరిగ హన్సి అనే విద్యార్థినులకు జనసేన నాయకులు అండగా నిలిచారు. ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు కూరగాయలు రూ 500 నగదు అందజేయగా దానికి తోడుగా సతీష్ రూ 3000 రాజశేఖర్ 1000 రూపాయలు అందిం చారని మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు తెలిపారు. **ప్రజాశక్తి పెదపారుపూడి** : మండలంలోని మోపర్రు ఇతర గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను ఎంఎల్‌ఎ వర్ల కుమార్ రాజా ఆదివారం పరిశీలించారు. టిడిపి సీనియర్ నాయకుడు గుండప నేని శ్రీనివాసరావు (స్వామి),అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పెదపారుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాసం పొందుతున్న వారికి గుడివాడ దివంగత ఎమ్మెల్యే కఠారి సత్యనారాయణ తనయుడు, మాజీ మంత్రి కఠారి ఈశ్వర్ కుమార్ సోదరుడు కఠారి రామ్ కుమార్ తన సొంత నిధులతో 200 మంది వరద బాధితులకు భోజన ఏర్పాట్లు చేశారు.

బాధితులను ఆదుకోవాలని వినతి

పెనమలూరు : అలాగే పెనమలూరు మండల సిపిఎం ఆధ్వర్యంలో పులిపాక కరకట్ట కింద ప్రాంతాలలో సర్వే చేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని పులపాక పంచాయతీ ఈవో పద్మ వతికి నాయకులు వినతిపత్రం అందించారు. అలాగే పులిపాక సర్పంచ్‌కు ప్రజలు

పడుతున్న ఇబ్బందులు తెలియ ఎజేశారు. ప్రభుత్వం వెంటనే ఈ కరకట్ట కింద పులిపాక, యనమకుదురు ప్రాంతంలో ఉన్న వరద బాధితులను ఆదుకోవాలని సిపిఎం నాయకులు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి త్రిమూర్తులు, సిఐటియు నాయకులుషేక్ మస్తాన్వలి, ప్రజానాట్య మండలి కష్ణా జిల్లా కార్యదర్శి షేక్ కా సిం, పెనమలూరు మండలం మహిళా సంఘం కార్యదర్శి పాతాళ లక్ష్మీ వలిమా పాల్గొన్నారు. అలాగే యనమలకుదురు చింతల కట్ట కింద ఏటి ఒడ్డున నివాసం ఉంటున్న పేద కుటుంబాలకు చెందిన ఇళు నీటిలో మునిగిపోయాయి. సుమారు 200 మంది కుటుంబాలకు బిల్డర్ బాబి కుటుంబానికి ఒక లుంగీ చొప్పున సిపిఎం కార్యకర్తల సహాయంతో ఇంటింటికి వెళ్లి పంచారు.

కాంగ్రెస్ కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా గొల్లు కృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా గొల్లు కృష్ణ నియమి తులయ్యారు. గన్నవరం నియోజకవర్గం అంపాపురం శివారు ఏ.సీతారా మపురం గ్రామానికి చెందిన గొల్లు కృష్ణ ప్రస్తుతం పిసిసి డేలిగేట్, ఎఐసిసి మెంబర్ గా ఉన్నారు. 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన గొల్లున.కష్ణ నియామకం పట్ల పార్టీ శ్రేణులు, పలువురు హర్షం వ్యక్తంచేసి అభినందనలు తెలియజేశారు.

భర్తను చంపిన భార్య

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామానికి చెందిన కన్నెగంటి రామ భూషణంరావు (53)ను భార్య నాగశిరోమణి, ఆమె తల్లి అవిరినేని ఝాన్సి లక్ష్మీ ఇరువురూ కలిసి శుక్రవారం రాత్రి సమయంలో ఇంట్లో నిద్రిస్తూ ఉండగా కర్రతో తల మీద కొట్టి చంపారని హనుమాన్ జంక్షన్ సిఐ సత్య నారాయణ తెలిపారు. మృతి గురించి మృతుని అక్క పెండ్యాల పూర్ణ కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వ్యక్తి హత్య

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకు పెట్రోల్ బంకు వద్ద ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. గుమ్మడి ప్రకాష్ రావు అనే వ్యక్తిని హత్యచేసి వీరంకిలాకు సెంటర్ వద్ద పెట్రోల్ బంకు సమీపంలో బస్సు షెల్టర్లు పడేశారు. మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ప్రకాశరావును హత్య చేసిన చందోలు రాజశేఖర్ అనే వ్యక్తి పోలీసులు అరెస్టు చేశారు. సిఐ చిట్టిబాబు, ఎస్ఐ శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు బోల్తా

ప్రజాశక్తి-గన్నవరం : రాజమండ్రి ప్రయాణికులతో నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు జాతీయ రహదారిపై బోల్తా పడిన సంఘటన శనివారం రాత్రి బాపులపాడు మండలం వీరవల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. బస్సులో ఎనిమిది మంది ప్రయాణికులు ఉండగా నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి.రహదారిపై బస్సు బోల్తాపడడంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం కలగడంతో పోలీసు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలు రాకపోకలను క్రమ బద్ధీకరించారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం : హనుమాన్ జంక్షన్ సిఐ సత్యనారాయణ పర్యవేక్షణలో వీరవల్లి ఎస్ఐ శ్రీనివాస్ వీరవల్లి వైయస్సార్ కాలనీలో ధర్మవరపు శివపార్వతి డాబా ఇంట్లో కోతముక్క పేకాట ఆడుతున్న తొమ్మిదిమంది వ్యక్తులు పట్టుకున్నారు.వారి నుంచి రూ.13,700 నగదు , 9 సెల్ ఫోన్లు, ఆరు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. వారి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడినట్లయితే , వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

రేషన్ బియ్యం పంపిణీ

ప్రజాశక్తిపెదపారుపూడి : మండలంలోని గురువిందగుంట గ్రామంలో తహసిల్దార్ యలకుర్తి రంగారావు చేతుల మీదుగా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. బియ్యం పంపిణీ జరగటం లేదని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు హుటా హుటిన రేషన్ బియ్యాన్ని వీఆర్వో శ్రీనివాస్, వీఆర్ఏ లు, డీలర్ నాగరాజుతో కలిసి పంపిణీ చేసినట్లు తహసిల్దార్ వివరించారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అభినం దనీయ మని కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచ కర్ల రంగారావు అన్నారు. అధిక వర్షాలు, వరదల వల్ల సర్వం కోల్పోయి నిరాశ్రయులై మండలంలోని తరిగొప్పల గ్రామంలోని పాఠశాల లో పునరావాసం పొందుతున్న వారికి ఆదివారం ఉయ్యూరుకు చెందిన శ్రీ బాలాజీ హెూమియో కేర్ డాక్టర్ కోట శ్రీనివాసరావు, శ్రావణిలు ఆర్థిక సహాయంతో కంకిపాడు మండల ఐద్వా కార్యదర్శి ఆలపాటి ఉషారాణి, కంభంపాటి ఝాన్సీ రాణి ల ఆధ్వర్యంలో ఆహారం, బట్టలు, చాపలు, దోమ తెరలు, అగ్గిపెట్టెలు, మస్కిటో కాయిల్స్ అందజేశారు.

ముంపులోనే కాలనీలు

గుడివాడలో వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి కొల్లు, ఎంపి బాలశౌరి

అవనిగడ్డలో పులిగడ్డ అక్విడెట్ వద్ద వరద పరిస్థితి

అవనిగడ్డలో బాధితులకు చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

గుడ్లవల్లేరు మండలంలో పునరావాస బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్

గన్నవరం మండలంలో వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఆర్‌డిఒ

ఇబ్రహీంపట్నంలో వరద బాధితులకు భోజనం అందిస్తున్న దృశ్యం



కేసరపల్లి వద్ద పడిన గండి

గుడివాడలో వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి కొల్లు, ఎంపి, ఎంఎల్‌ఎ

నందిగామంలో వరద ప్రాంతాల్లో బాధితులకు బియ్యం అందిస్తున్న సిహెచ్ బాబురావు

విజయవాడలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భోజనం ఏర్పాట్లు

విజయవాడలో ముంపులోనే ఉన్న కాలనీలు

ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులను పరామర్శిస్తున్న మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, అధ్యక్షులు జ్యోతిబసు

కంకిపాడులో పర్యటిస్తున్న అధికారి కృష్ణచైతన్య, ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరం

జగ్గయ్యపేటలో బాధితులను పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ

పెనుగంచిప్రోలులో బాధితులకు సాయం చేస్తున్న దృశ్యం

విజయవాడలో భోజనం వద్ద బారులుతీరిన వరద బాధితులు

కంచికచర్లలో వరద ఉధృతి

తిరువూరులో పొంగిప్రవహిస్తోన్న వాగులు

భవానీపురంలో ఇళ్లను శుభ్రం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
సోమవారం
9 సెప్టెంబర్ 2024

ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి

ఇంకా ముంపులోనే విజయవాడ శివారు ప్రాంతాలు

విజయవాడలో అధికారులకు సూచనలిస్తున్న డిజిపి

విజయవాడలో రోడ్లపై తగ్గని వరద నీరు

విజయవాడ రాజరాజేశ్వరిపేటలో తగ్గని వరద

విజయవాడలో వరద నీటిలోనే కాలనీలు

విజయవాడ ప్రకాశం బ్యారేజీకి మరమ్మతులు చేస్తున్న దృశ్యం

విజయవాడలో నీట మునిగిన ఇళ్లు

విజయవాడలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చెత్తను శుభ్రం చేస్తున్న దృశ్యం

కృష్ణా మిల్క్ యూనియన్‌కు రూ.11 లక్షల విరాళం

ప్రజాశక్తి, వన్‌టౌన్ : చిట్టినగర్ ప్రాంతంలో గల కష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీకి అపార నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో శ్రీ శ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి కృష్ణా మిల్క్ యూనియన్‌కు రూ.11 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుకి చినజీయర్ స్వామివారు ఫోన్ చేసి ఇటీవల వచ్చిన తుపాన్ వరదల వల్ల కృష్ణా మిల్క్ యూనియన్, విజయవాడ ఫ్యాక్టరీకి జరిగిన నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ నిమిత్తం జీయర్ స్వామి రూ.11 లక్షలను విరాళంగా ప్రకటించినట్లు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఫ్యాక్టరీలో కార్యకలాపాలు అతిత్వరలో పున:ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని చినజీయర్ స్వామి ఆకాంక్షించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - మైలవరం : మైలవరానికి చెందిన దారువ సాంబయ్య కేన్సర్ వ్యాధితో శనివారం మృతి చెందాడు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక నితీష్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు అందజేశారు.

సుగాలి కాలనీ వాసులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్ఎస్‌పి కాలువ కట్టకు గండిపడి వరద నీటితో సుగాలి కాలనీ ముంపునకు గురవుతున్నా సంబంధిత ఎన్ఎస్‌పి అధికారులు పట్టించుకోవట్లేదని తిరువూరు నగర పంచాయతీ 9వ వార్డు కౌన్సిలర్ మూడు దుర్గారావు ఆరోపించారు. నాగార్జున సాగర్ తిరువూరు మేజర్ కాలువ సుగాలీ కాలనీకిలానుకుని ఉందని, వర్షపు నీరు ఇళ్ళలోకి చేరి కాలనీవాసులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవట్లేదని ఆరోపించారు.కెనాల్ మెయిం టినెన్స్ లేక కాలువల్లో కట్టల పైన ముళ్ళచెట్లతో పొదలు గుబురుగా పెరిగి విష సర్పాలకు ఆవాసాలుగా మారాయని తెలిపారు. ఇప్పటికైనా తిరువూరు ఎన్ఎస్‌పి ఎఇ, డిఇ స్పందించి తక్షణ చర్యలు తీసుకోకుంటే సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతామని దుర్గారావు హెచ్చరించారు.

నష్టపోయిన కుమ్మరి కుటుంబాలను కూడా...

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ వరదల్లో నష్టపోయిన కుమ్మర (శాలివాహన) కుటుంబాలకు ప్రభుత్వం చేయూత అందజేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ, ఆంధ్ర ప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య ఒక ప్రకటనలో కోరారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మా కుమ్మర శాలివాహన కులస్తులు శ్రమకోర్చి సమకూర్చుకున్న మట్టి, కుండలు కాల్చే అమాలు ఈవరదల్లో పూర్తిగా కొట్టుకుపోయాయని పేర్కొన్నారు. తిరిగి జీవనం సాగించడానికి వారి ఆర్థిక అవసరతలు తీర్చాలని కోరారు.

అష్ట దిగ్బంధంలో పైడూరుపాడు, ఈలప్రోలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆహారం, మంచినీరు, నిత్యావసరాలు అందక బుడమేరు వరద బాధితులు ఆకలి కేకలు వేస్తున్నారు. వరదల నేపథ్యంలో ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు, విజయవాడ రూరల్ మండలం పైడూరుపాడు గ్రామస్తులు వారం నుండి భాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నారు. నాలుగు వైపులా బుడమేరుతోపాటు వాగులు దిగ్బంధించడం వరద బాధితులకు అధికారులు, ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది నుండి సహాయం నామమాత్రంగానే అందుతోంది. హెల్త్ ఎమర్జెన్సీ వస్తే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను ఆదుకోవాలని పైడూరుపాడు, ఈలప్రోలు జగన్ కాలనీలకు చెందిన ప్రజలు ప్రభుత్వానికి, స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

భోజనం, నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : అముర్త్ సంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు శనివారం మోటూరి హనుమంతురావు శ్రామిక భవన్లో వందమందికి బెడ్ షీట్స్, ఫ్రూట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని తెలిపారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడారు. సిపిఎం డివిజన్ నాయకులు పాల్గొన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం విజయవాడ శాఖ వారిచే వరద బాధితుల సహాయార్థం స్థానికంగా వన్‌టౌన్ బ్రహ్మకుమారి శాఖ నందు బియ్యము, పప్పు, నూనె మొదలైన నిత్యావసర ఆహార పదార్థాలతో పాటుగా దుస్తులు కూడా పంపిణీ కార్యక్రమం శనివారం పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీరావు, బహ్మకుమారి శాంత, విజయవాడ శాఖ నిర్వాహకులు జయ పాల్గొన్నారు. వరద బాధితులకు ఆహారాన్ని అందించడానికి చిట్టినగర్‌లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఏర్పాటుచేసిన కమ్యూనిటీ కిచెన్‌ను టిడిపి మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్ ఆదివారం సందర్శించారు. ఆహార పదార్థాల పంపిణీలో జలీల్‌ఖాన్ పాల్గొన్నారు. భవానీపురం 45వ డివిజన్ జోజినగర్‌లో వరద ముంపులో చిక్కుకున్న వారి ప్రతి ఇంటికి సిపిఐ ఆధ్వర్యంలో దుప్పటి, టవల్స్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు, రాజ్యసభలో సిపిఐ పక్ష నాయకులు సంతోష్ కుమార్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.

నందిగామ : నందిగామ కాకతీయ – అపోలో విద్యాసంస్థల ఆధ్వర్యంలో సింగ్‌నగర్‌లో ఇంటిటింటికీ వెళ్లి వరద బాధితులకు రెండోసారి ఆదివారం బియ్యం, వాటర్ బాటిల్స్, చట్నీ, పప్పు, పంచదార నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. పంపిణీకి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, మిత్రులకు, స్కూల్ డైరెక్టర్ కాపా కార్తికేయ అభినందనలు తెపారు.

పెనుగంచిప్రోలు : ముచ్చింతాలలో కొణకంచి హెూలీ గాడ్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం వరద బాధితులకు నిత్యావసర సరకులు అందజేశారు. పెద సంఖ్యలో వరద బాధితులకు బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు పేదలకు చర్చి పాస్టర్ పాల్ శ్రీనివాసరావు, వసంత చేతులు మీదుగా పేదలకు పంపిణీ చేశారు. పాస్టర్ ప్రభాకర్ మద్దుల, ప్రియా, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విజయవాడ : సీనియర్ ఐఎఎస్ అధికారి వ్యవసాయ సాధికారిక సంస్థ సిఇఒ బి.రామారావు, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎం.రవీంద్రనాథ్ బాబు పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అయోధ్య నగర్‌లోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో దాదాపు రెండు లక్షల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులను సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన వరద బాధితులకు అందించారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్కాపురం కనకారావు, అన్నవరపు బ్రహ్మయ్యలు మాట్లాడుతూ ఐదు కిలోల బియ్యం, వంట నూనె ప్యాకెట్, ఉల్లిపాయలు, చింతపండు, కందిపప్పు వంటి సరుకులతో కూడిన కిట్లను బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పివి రమణయ్య, ఏసీబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.నాగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ అర్బన్ : వరద బీభత్సంతో సర్వం కోల్పోయిన బాధితులకు మేం సైతం అంటూ విభిన్న ప్రతిభావంతులు (అంధులు) ముందుకు వచ్చారు. విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ఆదివారం కలిసి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. సాయంగా నిలిచిన అంధులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు వీరభద్రరావు, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి జమలయ్య, సహాధ్యక్షులు దుర్గారావు పాల్గొన్నారు.

వత్సవాయి : జగ్గయ్యపేటకు చెందిన అన్నెపాగ పవన్ కార్తీక్, షేక్ అబ్దుల్ వహాబ్ సారథ్యంలో లింగాల గ్రామ దళితవాడలో ప్రభుత్వ, ప్రజా చేయూతకు అందుబాటులోలేని షుమారు 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు లేదా ప్రకతి వైపరీత్యాలు సంభవించి నిరాశ్రయులుగా ఉన్నప్పుడు మన వంతు సహాయంగా వారికి సహాయాలన్నారు. బొడ్డు.వెంకటేశ్వర్లు, రాయల.కుటుంబరావు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : వరదల వల్ల ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాదు అందజేశారు. విజయవాడ రూరల్ మండలం పైడూరుపాడు గ్రామానికి చెందిన బద్రి నాగ దుర్గారావు ఇటీవల వచ్చిన వరదలకు చిక్కుకుపోయి ప్రమాదవశాత్తు మృతిచెందారు. వరదల్లో చనిపోయిన వారికి ప్రకటించిన ఆర్థిక సహాయం కింద రూ.5 లక్షల చెక్కను ఎంఎల్ఎ వసంత, జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ) బాధితులకు అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇబ్రహీంపట్నం గాజులపేట లోని వరద బాధితులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మల్లెల పద్మనాభరావు నగర్లో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి రెడ్ స్టార్ యుటిఎఫ్ నాయకులు కృష్ణారావు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ వరద ముంపు ప్రాంతాల్లో సాయంత్రం 300 మందికి భోజనాలు అందించే కార్యక్రమం ఏర్పాటు చేశామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు సుందరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ 50 సంవత్సరాల కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. విరాళాలు సేకరించి, ఉపాధ్యాయుల విరాళాలతో వరద బాధిత ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పి.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బి రెడ్డి స్టార్ డి.హరి ప్రసాద్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమర్ నాయక్, ఆర్మ్ స్ట్రాంగ్ విజయవాడ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి బి.రమేష్ జిల్లా నాయకులు ఎం.శ్యాం ప్రసాద్, సిఐటియు నాయకులు మహేష్, విఠల్‌రావు, పాల్గొన్నారు.

వన్‌టౌన్ : స్థానిక కెఎల్ రావు నగర్‌లో ఎపి బిసి సంఘాల కూటమి చైర్మన్ డాక్టర్ ఎన్.వి.రావు ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం లడ్డు, ఉండ్రాళ్ళు ప్యాకెట్లను వరద బాధిత ప్రజలకు పంపిణీ చేశారు. కన్వీనర్ డాక్టర్ ఎంవిఎస్ మూర్తి సౌజన్యంతో కో –కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, ఉప చైర్మన్ బాయన శేఖర్‌బాబు పాల్గొన్నారు.

నాలుగో రోజు సేవా కార్యక్రమాలు

విజయవాడ : కొండ చరియలు విరిగిన, వరద బాధితుల కోసం మూడో రోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు విజయవాడలోని సున్నపుభట్టీల సెంటర్ వద్ద ఉన్న పూలే అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేశారు. వారం రోజులుగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న పునారావాస కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, మెడికల్, సచివాలయం సిబ్బందికి ఏర్పాటు చెశారు. ఈ సేవా కార్యక్రమం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, జి.నటరాజు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.క్రాంతికుమార్, సిపిఎం నాయకులు పి.మురహరి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.అశోక్, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్.మనోహర్, ప్రజాసంఘాల నాయకులు, ఐద్వా నాయకులు, పాల్గొన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు పెనుమల్లి మధు పర్యవేక్షణ చేస్తున్నారు.

భారీ వర్షాలకు పశుగ్రాసం కొరత

కూరగాయల రైతులకు అపార నష్టం

ప్రజాశక్తి - నందిగామ : భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల కారణంగా నందిగామ నియోజకవర్గంలోని వరద ముంపు గ్రామాల్లో పశుగ్రాసం కొరత కారణంగా పశువులు ఆకలితో అలమటిస్తున్నాయి. పశుగ్రాసం దొరకక మూడు గేదెలు మృతి చెందిన సంఘటన నందిగామ మండలం అనాసాగరంలో శనివారం జరిగింది. మేత లేక మరో గేదె పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. అనాసాగరం గ్రామంలో సిరి వెళ్ల కృష్ణ, వెంకమ్మలకు చెందిన గేదెలకు పశుగ్రాసం లేక ఇబ్బందులు పడుతున్నాయి. మూడు గేదెలు మృతి చెందాయి. సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లటంతో బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశుగ్రాసం కల్పించటంలో పశు సంవర్థక శాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. వరదల కారణంగా ఎండుగడ్డి నీటిలో నాని కొట్టుకు పోయింది. పంటపోలాలు ముగింపులో ఉండటం వల్ల పచ్చి గడ్డి కుళ్ళి పోయింది. దీంతో మూగజీవాలు అల్లాడుతున్నాయి. వరదల సమయంలో ఎక్కువ మంది తమ పశువులను విడిపించలేక పోవడంతో అవి వరద ఉధృతికి కొట్టుకు

పోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయల విలువైన పశువులను కోల్పోయిన తమను కూడా ఆదుకోవాలని ఆ రైతులు సైతం ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కూరగాయల రైతులకు అపార నష్టం

కూరగాయలు పండించే రైతులు భారీ నష్టాలను చవి చూశారు. గత నెల చివరిలో కురిసిన భారీ వర్షాలకు ముందే ఆగస్టు నెల మొదటి వారంలోనే కురిసిన నానుడి వర్షం కారణంగా కూరగాయల పంటలు తేమ ఆరక కలుపు పెరిగింది. కూరగాయలు పండించే కంచల, ఐతవరం, అనాసాగరం, తుర్లపాటు, ముప్పాళ్ళ, మాగల్లు, కంచికచర్ల, వీరులపాడు గ్రామాల్లో కొన్ని గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోయారు.

బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలి : సిపిఎం

మేత లేక చనిపోయిన మూడు గేదెలకు లక్ష రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం నందిగామ అనాసాగరం నాయకులు కరి వెంకటేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే పశువులకు పశుగ్రాసం అందించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా నరహరిశెట్టి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నరహరి శెట్టి నరసింహా రావు మూడోసారి నియమితులయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆశీస్సులతో, ఎఐసిసి నరహరిశెట్టి నరసింహారావును సిటీ కాంగ్రెస్ అధ్యక్షులుగా మరోసారి నియమిం చారు. ఈ మేరకు ఎఐసిసి జనరల్ సెక్రెటరీ కె.సి.వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు నరసింహారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

స్తంభించిన రాకపోకలు

తిరువూరు : తిరువూరు నుండి విస్సన్న పేట వెళ్ళే రోడ్డులోని మల్లెల మధ్యలో ఉన్న అలుగు వాగు, మునకుళ్ల శివాలయం వద్ద అలుగు వాగు, చౌట పల్లి లోలేవల్ బ్రిడ్జిపైకి వెదుళ్ల వాగు పొంగి పరవళ్ళు తొక్కుతుంది. టేకులపల్లి, గానుగపాడు మధ్య ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీనితో రాకపోకలు స్తంభించాయి.

బాధితులను ఆదుకుంటాం : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - అవనిగడ్డ : వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర గనుల భూగర్భవనరుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బాధితులకు హామీ ఇచ్చారు. ఆదివారం మంత్రి రవీంద్ర తో పాటు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి అవనిగడ్డ మండలం పులిగడ్డ పల్లెపాలెం ఎడ్ల లంక గ్రామాల్లో వరద బాధితులకు దాతల సహకారంతో చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల లంక వద్ద మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ఇంతటి వరద గతంలో ఎప్పుడూ రాలేదని పులిగడ్డ ఆక్విడేట్ పూర్తిగా మునిగి పైన ఆరేడు అడుగుల నీరు ప్రవహించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయం తదితర రంగాలకు రూ 6. 900 హొటల్ నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. ఈనెల 10వ తేదీలోగా ఎనిమినేషన్ నిర్వహించి పంట నష్టం ఇండ్ల నష్టం అంచనాలు రూపొందిస్తారని ఈనెల 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు గ్రామ సభల ద్వారా సోషల్ ఆడిట్ నిర్వహించి ఈనెల 18న కలెక్టర్ తుది జాబితా ప్రకటిస్తారని తెలిపారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, జనసేన మచిలీపట్నం పార్లమెంట్ ఇంచార్జ్ బండి రామకష్ణ పాల్గొన్నారు. **గుడివాడ :** నందివాడ మండలంలోని వరద ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాలైన చిన్నలింగాల, పెద్దలింగాల, పుట్టగుంట, చేదుర్తిపాడు ఒద్దులు మేరక, రామపురం, కుదరవల్లి, ఇల్లపర్రు ప్రాంతాలను ప్రతేకంగా బోట్లు ద్వారా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎం.పి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు పరిశీలించారు. స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారిణి పద్మావతి, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు పాల్గొన్నారు. బాధితులకు టిడిపి రూరల్ మండలం నాయకులు వెయ్యి మందికి భోజనాలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాయం వద్ద ఎంఎల్ఎ మాట్లాడారు.

పారిశుధ్యం నిర్వహణకు 7వేల మంది కార్మికులు

నగర కమిషనర్ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం వరద ప్రభావిత ప్రాంతమైన అజిత్ సింగ్‌నగర్‌లో పర్యటించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలడిగి తెలుసుకున్నారు. తమ తమ సమస్యలను వరద బాధితులు కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా ప్రభుత్వం, నగరపాలక సంస్థ నిత్యం చర్యలు తీసుకుంటుందని అన్నారు. నగర పరిధిలో ఉన్న 64 వార్డుల్లో 32 వార్డుల్లో వరద ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయని, 149 వరద ప్రభావిత సచివాలయాల్లో, ఇప్పటివరకు 135 సచివాలయాలలో పారిశుధ్య నిర్వహణ శరవేగంగా జరుగుతుందని, మిగిలి ఉన్న 14 సచివాలయాల్లో వరద నీరు ఇంకా తగ్గుముఖం చూపకపోవడంతో పారిశుధ్య నిర్వహణ చేయలేకపోతున్నారన్నారు. అయినప్పటికీ డ్రోన్ల సహాయంతో హైపోక్లోరైడ్, ఎమ్ఎల్ ఆయిల్స్ స్ప్రే చేసి ప్రజలు అనారోగ్య బారిన పడకుండా చూసుకుంటున్నారన్నారు. 135 సచివాలయాల్లోని 31 సచివాలయాల పరిధిలో 100 శాతం పారిశుధ్య నిర్వహణ జరిగిందని, అందుకు అవసరమగు 361 మెషిన్లతో పారిశుధ్య నిర్వహణ చేస్తూ నిత్యం 110 ఫైర్ పంపుల సహకారంతో వరద ప్రభావితమైన ప్రాంతాల ప్రజల ఇల్లు, షాపులు శుభ్రపరుస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు దాదాపు 12,500 ఇళ్లను శుభ్రపరిచారని, నీళ్లు నిండిపోయి ఉన్న ప్రదేశాల్లో ఫై డిపార్ట్మెంట్ వారి 12, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ వారి 166 పంపుసెట్లు ద్వారా వరద నీటిని బయటకు తీస్తున్నారని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న 458 కిలోమీటర్ల రోడ్లలో 292 కిలోమీటర్ల రోడ్ల పారిశుధ్య నిర్వహణ జరిగిందని, దాదాపు 1500 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు తొలగించారని, ప్రజలు అనారోగ్య పాడిన పడకుండా ఉండేందుకు 56 మెట్రిక్ టన్నుల బ్లీచింగ్ పౌడర్ లను వరద ప్రభావిత ప్రాంతాలలో నిత్యం వేస్తూ పారిశుధ్య నిర్వహణ జరుగుతుందని కమిషనర్ అన్నారు. 534 కిలోమీటర్ల డ్రెన్‌లలో 277 కిలోమీటర్ల డ్రైన్ల పూడికలు తీసివేశారని నిత్యం ఫాగింగ్ చేస్తూ ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేస్తున్నట్లు తెలిపారు. అధునాతన టెక్నాలజీ ఉపయోగించి డ్రోన్ల సహాయంతో ఎంఎల్ హైపోక్లోరైడ్ స్ప్రే చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగరపాలక, ఇతర పురపాలక సంస్థల నుండి వచ్చిన 7వేలకు పైగా పారిశుధ్య కార్మికుల సహకారంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలైన 32 వార్డులకు 32 మున్సిపల్ కమిషనర్లతో, ప్రత్యేక పర్యవేక్షణలో నిత్యం పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

మరోసారి దివిసీమకు కృష్ణా వరద

ప్రజాశక్తి - అవనిగడ్డ : మరోసారి దివిసీమకు వరద వార్త పిడుగు పడినట్లు అయ్యింది. ఇప్పటికే భారీ వరద ఉధతికి సర్వం కోల్పోయి దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న కష్ణానది పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలకు ప్రకాశం బ్యారేజీ నుండి 4.5 0 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేసినట్లు వార్తలు రావడంతో దివిసీమలోని కష్ణా నది పరివాహక ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వరద ముంపుకు గురై ఇంకా సాధారణ పరిస్థితిలో నెలకొనక పోగా పాత ఎడ్ల లంక గ్రామం వరదనీటిలోనే ఉంది. ఆ గ్రామానికి వెళ్లాలన్న ఆ ప్రజలు బయట ప్రాంతాలకు రావాలన్నా పడవల్ని ఆశ్రయించాల్సి వస్తుంది. మరోవైపు అవనిగడ్డ బాలికల ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారు ఇంకా ఆ గ్రామానికి చేరుకునే లేదు మరోసారి వరద ఉధతి రావడంతో దిక్కుతోచని స్థితిలో ఆయా గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారు.పులిగడ్డ ఆక్విడేట్టు వద్ద ఇప్పటికే 15 అడుగుల మేర వరద ప్రవాహం కొనసాగుతూ ఉంది.

నీటిలో నానుతున్న గ్రామాలు

ప్రజాశక్తి - గన్నవరం : నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు,గ్రామాలు నీటిలో నానుతున్నాయి. చీమల వాగు పొంగి బీబీ గూడెం, కేసరపల్లి, పురుషోత్తపట్నం, చిక్కవరం, గొల్లనపల్లిలో ఇళ్లకు నీరు పట్టింది. రోడ్లు మురుగుతో నిండాయి. ఎటు చూసిన మురుగు ముంచెత్తింది. వి.యన్ పురంలో పరిస్థితి దయనీయంగా మారింది. రెండు వేల జనాభా, ఆరు ప్రధానమైన రోడ్లు ఉండగా అంతర్గత రోడ్లు 80 ఉన్నాయి. వాటిని పూర్తి గా అభివృద్ధి చేయకపోవడంతో నీరు నిలిచి నడవటానికి వీల్లేని దుస్థితి నెలకొంది.

ట్యాంకర్ల ద్వారా అందించిన నీటినే తాగాలి

ప్రజాశక్తి - విజయవాడ : వరద ప్రభావిత ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని మాత్రమే తాగాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం అయోధ్య నగర్, బుడమేరు కట్ట వద్ద సూర్య కాలనీ అయోధ్య నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న 7 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్స్‌లో, మూడు వరదల వల్ల పాడైనప్పటికీ, ఇంజనీరింగ్ సిబ్బంది వెంటనే స్పందించి సత్వరమే మరమ్మతులు చేసి తిరిగి పునరుద్ధరిచ్చారని అన్నారు. ప్రస్తుతానికి 1,29,000 త్రాగునీటి కుళాయి కనెక్షన్లలకు నీటి సరఫరా జరుగుతుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలైన సర్కిల్ వన్ పరిధిలోని కేఎల్ రావు నగర్, ఊర్మిళ నగర్, నిజాంగేట్, కబేలా, ఐరన్ యార్డ్, హెచ్‌బి కాలనీ, సర్కిల్ టు పరిధిలో ఉన్న సింగ్ నగర్, వాంబే కాలనీ, నందమూరి నగర్,శాంతినగర్, పాత రాజరాజేశ్వరి పేట, కొత్త రాజరాజేశ్వరి పేటలోని ప్రజలందరూ వాడేందుకు మాత్రమే ఉపయోగించాలన్నారు. 200 పైగా టాంకర్లతో త్రాగుటకు సురక్షితమైన మంచినీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వరద నీరు ఉండిపోవటం వల్ల కేవలం ఐదు ప్రాంతాలైన రాజీవ్ నగర్, కండ్రిక, ఎన్ యస్ సి బోస్ నగర్, ప్రకాష్ నగర్, ఉడా కాలనీలో నీటి సరఫరా ఇవ్వలేనందున ట్రాక్టర్ల సంఖ్య పెంచి ఆ ప్రాంతాల ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నారని అన్నారు.

సీతమ్మ పాదాల వద్ద వినాయకుడి నిమజ్జనాలు

ప్రజాశక్తి - విజయవాడ : వినాయకుని నిమజ్జనం సీతమ్మవారి పాదాలు కృష్ణానదిలో మాత్రమే చేయాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ మేరకు కమిషనర్ నగర ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నగరపాలక సంస్థ వినాయక చవితి నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. వినాయక చవితి అయిన తర్వాత ప్రజలు నిమజ్జనం చేసేటప్పుడు విజయవాడ నగర పాలక సంస్థ నిర్దేశించిన ప్రాంతమైన సీతమ్మ వారి పాదాలు కష్ణా నదిలో మాత్రమే నిమజ్జనం చేయాలని కోరారు. నగర పరిధిలో ఉన్న బందర్ కాలువ, ఏలూరు కాలువ, రైవస్ కాలువల్లో నిమజ్జనం చేయవద్దని ప్రజలను కోరారు. ప్రతి సంవత్సరం దాదాపు ఒక వెయ్యి వినాయకుని విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని, వాటి నిమజ్జనానికి రెండు క్రేన్లు, ఒక జెసిబి, ఒక ప్రొక్లైనర్ ఏర్పాటు చేశారని. వాటి నిర్వహణకు నలుగురు, మూడు షిఫ్టలలో పని చేస్తారని, అందుకు అవసరమైన పారిశుధ్య నిర్వహణ, లైటింగ్ అని ఏర్పాట్లతో విజయవాడ నగరపాలక సంస్థ సిద్ధంగా ఉందని ప్రజలందరూ దీనికి సహకరించి, కేవలం విజయవాడ నగరపాలక సంస్థ వారు నిర్దేశించిన ప్రాంతమైన సీతమ్మ వారి పాదాలు, కృష్ణా నదిలో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు.

గరికపాటి ఆశయ సాధనకు పునరంకితమవుదాం

వర్ధంతి కార్యక్రమంలో పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్. అనిల్‌కుమార్

ప్రజాశక్తి - కంకిపాడు : ప్రజానాట్య మండలి(పిఎన్ఎం) వ్యవస్థాపకులు డాక్టర్ గరికపాటి రాజారావు ఆశయాలకు పునరంకితమవుదామని పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ అన్నారు. రాజారావు 61వ వర్ధంతిని పిఎన్ఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెనమలూరు మండలం పోరంకిలో ఆదివారం నిర్వహించారు. , పిఎన్ఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ ఖాసీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ మాట్లాడుతూ కొన్ని శక్తులు మతం, కులం పేరుతో తిరోగమన భావజాలాన్ని సమాజంలో నింపుతున్నాయన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రజల కోసం, ప్రగతి కోసం ప్రజా కళలను రూపొందించి ప్రజలను చైతన్య పరచడమే గరికిపాటికి ఇచ్చే నివాళి అవుతుందన్నారు. అనుమోలు ఛారిట్రబుల్ ట్రస్టు చైర్మన్, పోరంకి మాజీ సర్పంచ్ అనుమోలు ప్రభాకరరావు మాట్లాడుతూ డాక్టర్ రాజారావు పేరుతో పోరంకిలో ప్రజాకళాకారుల కోసం భవనాన్ని నిర్మించేం దుకు కృషి చేస్తానన్నారు. తొలుత రాజారావు విగ్రహానికి పిఎన్ఎం రాష్ట్ర నాయకులు , కళాకారులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి, సీనియర్ కళాకారులు నార్నే వెంకట్రావు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం : వైసిపి శ్రేణుల నిరసన

ధ్వంసమైన వైయస్ విగ్రహం

ప్రజాశక్తి - కంచికచర్ల : మండలంలోని కీసరలో జాతీయ రహదారి పక్కన గల దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీనికి నిరసనగా దోషులను గుర్తించి కేసు నమోదు చేయాలని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించారు. వైఎస్ విగ్రహం ధ్వంసం చేయటం హేయమైన చర్య అన్నారు. వరదల సమయంలో బాధితులకు సహాయ కార్యక్రమాలు వదిలిపెట్టి, ఇలా విగ్రహాలను ధ్వంసం చేయడం చేయటం కూటమి ప్రభుత్వంలోని నాయకులకే చెల్లిందని ఆరోపించారు. తక్షణమే దోషులపై కసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఎస్ఐ రాజు కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, లీగల్ సెల్ నాయకులు వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జున్ రావు, నాయకులు కాలవ పెదబాబు పాల్గొన్నారు.

వీరులపాడు : వైఎస్ఆర్ విగ్రహం తగలబెట్టి వింత పోకడలకు పోతున్న అల్లరి మూకలను ఇప్పటికైనా అధికారులు, పోలీస్ శాఖ వారు కట్టడి చేయాలని పెద్దాపురంలో ఎంపిపి కోటేరు లక్ష్మీ కోరారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని అన్నారు. ఈ చర్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.

బేతేలు మదిరంలో నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వరద ప్రభావిత ప్రాంతాలలోని బాధితులకు సో వర్స్ మినిస్ట్రీ ఫౌండర్, చైర్మన్ నల్లూరి విజయకుమార్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం బేతేలు ప్రార్థనా మందిరం నందు 500 మంది వరద బాధితులకు నిత్యావసర సరుకులు, పంపిణీ చేశారు. ఈసందర్భంగా విజయకుమార్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు, మథర్ థెరిస్సా స్ఫూర్తితో విజయవాడలోని సింగ్‌నగర్, వైయస్ఆర్ కాలనీ, పైపులరోడ్డు, కొత్తూరు తాడేపల్లి, వెలగలేరు తదితర ప్రాంతాలలోని కుటుంబాలకు రు. 5 లక్షల విలువైన నిత్యావసర వస్తువులను అందచేసినట్లు తెలిపారు. బియ్యం, వంట సామాగ్రి, దుప్పట్లు, చీరలు, తదితర వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి దైవ సన్నిది చర్చి పాస్టర్ బెల్లంకొండ శివాజీరాజు, సోవర్స్ మినిస్ట్రీ వైస్ ఛైర్మన్ సాల్లూరి జయకుమారి, విశ్వాసుల బృందం, పాల్గొన్నారు.

వరదల పేరుతో ధరల దోపిడీ

ప్రజాశక్తి- గన్నవరం : విజయవాడలో వరదలు రావడంతో సరుకులు రావడం లేదని సాకుగా చెప్పి గన్నవరం మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు పెంచేశారు. దోపిడీ సాగుతోందని వినియోగదారులు చెబుతున్నారు. కనీసం దుకాణాలపై దాడులు చేసి రేట్లు పరిశీలించిన పరిస్థితి లేదు. ఇలాగైతే కష్టమని మహిళలు అంటున్నారు. కోడిగుడ్డు రూ.6, కంది పప్పు కిలో రూ.160. మంచినూనె రూ.180, పామాయిల్ రూ.115, బియ్యం రూ.60, ఉల్లిపాయలు కేజీ రూ. 70 ధరలు ఉన్నాయి.

ఎక్కడా లేని రేట్లు...నాగరాజు,

ఒకపక్క వర్షాలతో ఇబ్బంది పడుతుంటే మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశంలోకి వెళ్లాయి. ఎక్కడా లేని రేట్లు గన్నవరంలో ఉంటున్నాయి. ఇక్కడ సరకుల ధర లు కూడా బాగా వసూలు చే స్తున్నారు. ఈవిధమైన దోపిడీ ఎక్కడా ఉండదు. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో తె లియడం లేదు. దాడులు చేయకుంటే సామాన్యుల జీవనంచాలా కష్టమమువుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

మునేరుకు మళ్లీ వరద

తీర గ్రామాల ప్రజలు అప్రమత్తం

ప్రజాశక్తి - కంచికచర్ల : వరంగల్, ఖమ్మం తదితర చోట్ల, మన రాష్ట్రంలో కూడా భారీ వర్షాలు కురుస్తుండటంతో మునేరు, వైరా, కట్లేరుకు వరద చేరింది. కీసర బ్రిడ్జి వద్ద ఆదివారం మునేరు వరద 80 వేల క్యూసెక్కుల వరద ప్రవహించింది. ఆదివారం రాత్రికి వరద పెరిగే అవకాశం ఉందని సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు. తీర గ్రామాలైన గండేపల్లి, పెండ్యాల, ఎస్.అమరవరం, వేములపల్లి, గ్రామాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఆదివారం మునేరు వరద మరోసారి పెరగటంతో అధికారులు తీర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.

లింగాల బ్రిడ్జిపై వరద ప్రవాహం

ప్రజాశక్తి - వత్సవాయి : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు మరలా వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆదివారం ఉదయం నుండి లింగాల బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తోంది. పది రోజుల నుండి ఈ వరద ప్రవాహం రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. లింగాల బ్రిడ్జిపై రెండు చోట్ల గండ్లు పడటంతో పూడ్చివేత పనులకు స్థానిక ఎంఎల్‌ఎ శ్రీరామ్ తాతయ్య చొరవ తీసుకున్నారు. ఒక గండిని పూడ్చారు. మరో గండిని పూడ్చే క్రమంలో ఉండటంతో ఈ వరద రావటంతో పనులు ఆగిపోయాయి. ఈ వరద వరంగల్ జిల్లా పాకాల చెరువు దగ్గర నుండి ఖమ్మం జిల్లా మీదుగా ఎన్టీఆర్ జిల్లా మీదుగా ప్రవహిస్తుంది మండలంలో పోలంపల్లి చెక్ డాం నుండి ఈ వరద దిగుకు ప్రవహిస్తూ లింగాల బ్రిడ్జిపై ప్రవహిస్తుంది. ఈ వరద కీసరలో కలుస్తుంది. ఈ వరద వల్ల కొన్ని పొలాలు మునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాల్వ కట్ట పరిశీలన

పోలంపల్లి మున్నేరు డ్యాం లాకులు వద్ద తెగిపోయిన ప్రధాన కాల్వ కట్టను స్థానిక నేతలతో కలిసి ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ ఆదివారం పరిశీలించారు. ఈ గండ్లు పూడ్చడానికి తగిన ప్రతి పాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కాల్వకు పోలంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోనే దాదాపు పది గండ్లు పైన పడ్డాయి. అవే కాక పాత కరకట్టకు దాదాపు ఐదు గండ్లు పడ్డాయి. ఈ గండ్ల వల్ల వరిపోలాల్లో మట్టి ఇసుక మేటలు పెట్టి వేసిన నాట్లు పూర్తిగా ఇసుక మట్టితో మునిగి పోయాయి. నీట మునిగిన వరి పొలాలు పాచిపోయాయి.

జెసిబి టెలిస్కోపిక్ బూమ్ టీ65 ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మెటీరియల్ హ్యాండ్లింగ్ పరికరాలకు సంబంధించి ప్రముఖ సంస్థ జెసిబి సంస్థ టెలిస్కోపిక్ బూమ్ ఫ్లాట్‌ఫామ్ టి65డిని మార్కెట్లోకి తీసుకు వచ్చినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్‌శెట్టి తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఏరియల్ ఫ్లాట్‌ఫామ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సమావేశంలో నూతన ఉత్పత్తిని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన టి65డి యంత్రం విశ్వసనీయత, సమర్థత, సౌలభ్యంతో పాటు ముఖ్యంగా భద్రతకు సంబంధించి ఉన్నత ప్రమాణాలను అందిస్తుందన్నారు. జెసిబి సంస్థ ఎప్పటికపుడు వినియోగదారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నూతన ఉత్పత్తులను ఆవిష్కరిస్తుందని తెలిపారు. ఇటీవల కాలంలో వ్యాపారం, వాణిజ్యం పెరిగేకొద్దీ టెలిస్కోపిక్ బూమ్ లిఫ్ట్ వంటి ఉత్పత్తులకు అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత మొబైల్ డేటా సదుపాయం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : వరద ప్రభావిత వినియోగదారులకు ప్రముఖ టెలికాం సంస్థ వి ఉచిత మొబైల్ డేటా సౌకర్యం కల్పిస్తుందని సంస్థ ఏరియా ప్రతినిధి కె.సుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీపెయిడ్ వినియోగదారులకు వి రోజుకు 1జిబి ఉచిత మొబైల్ డేటా, 10 నిముషాల లోకల్, ఎస్‌టిడి అవుట్‌గోయింగ్, కాల్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయోజనాలు వాలిడిటీ 5 రోజుల వరకు ఉంటుందన్నారను. పోస్టు పెయిడ్ వినియోగదారుల కోసం బిల్లు చెల్లింపు గడువు తేదీలను ఏడు రోజుల పాటు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆఫర్‌లు ప్రత్యేక సదుపాయాలు తక్షణం అమల్లోకి వస్తాయన్నారు.

మున్సిపల్ కార్మికులకు కాశీనాథ్ పరామర్శ

విజయవాడ : ఆదివారం ఉదయం విధినిర్వహణ కోసం స్థానిక రాణిగారి తోట నుంచి నాలుగో డివిజన్ ప్రభుత్వ హాస్పటల్ మచ్చుర్ పాయింట్‌కు వస్తున్న మున్సిపల్ కార్మికుల ఆటోను లారీ ఢీకొనడంతో కార్మికులు గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ వర్కర్స్ గౌరవ అధ్యక్షులు దోనేపడి కాశీనాథ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో బాధిత కార్మికులను పరామర్శించి వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడలో మున్సిపల్ కార్మికులు అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మున్సిపల్ కార్మికులు ఉదయం 6 గంటలకు మచ్చుర పాయింట్ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వరదలో చిక్కుకుపోయిన మున్సిపల్ కార్మికులు సాహసం చేసి నగర ప్రజల కోసం నగర అభివృద్ధి కోసం వారి కుటుంబాన్ని వదిలి వచ్చి నగరాన్ని శుభ్రం చేసేందుకు వస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. మున్సిపల్ కమిషనర్ ఈ ఘటనపై స్పందించి బాధితులను పరామర్శించి మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్మికులను పరామర్శించిన వారిలో మున్సిపల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు ఎస్.జ్యోతి బస్, మున్సిపల్ వర్కర్స్ సిటీ కోఆర్డినేటర్ టి.ప్రవీణ్, సిఐటియు తూర్పు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎన్.కోట బాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ,కార్మికులు పాల్గొన్నారు.

గాయపడిన కార్మికులను ఆస్పత్రిలో పరామర్శిస్తున్న కాశీనాథ్, తదితరులు

దసరా ఉత్సవాల పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దసరా మహోత్సవాలు -2024 సందర్భంగా దసరా పనుల్లో భాగంగా ప్రతి సంవత్సరం వలె వినాయక స్వామి వారి దేవస్థానం వద్ద నుండి ప్రారంభమగు క్యూలైన్ పనులను ఆదివారం ఆలయ వైదిక కమిటీ వారిచే పూజలు నిర్వహించి, ఆలయ ఇఒ కె.ఎస్.రామారావుచే క్యూ లైన్ పనులు ప్రారంభించారు. ఆలయ ఇఒ కెఎస్ రామారావు, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్ లింగం రమాదేవి, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు, డీఈఈ రవీంద్ర, ఏఈ అశోక్, ఏఈఈ మస్తానయ్య ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

క్యూలైన్ పనులు ప్రారంభిస్తున్న ఇఒ రామారావు

వరద ప్రభావిత ప్రాంతాల్లో కరెంటు బిల్లులు రద్దుచేయాలి

ప్రజాశక్తి, భవానీపురం : వరద ప్రభావిత ప్రాంతాల్లో కరెంటు బిల్లులు రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల నివాసకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తుఫాన్ ప్రభావంతో గత వారం రోజుల నుండి పడుతున్న వర్షాలు వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన కుటుంబాలు వాళ్ల నివాస గృహాలకు , చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని జీవనం గడిపే వాళ్ళకు చిన్న చిన్న పరిశ్రమలకు విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత వారం రోజులుగా పనులు కూడా లేవని, బయటకు వెళ్ళలేని పరిస్థితి వుందన్నారు.

1,700 బృందాలతో వరద నష్టం అంచనా : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద ముంపు కారణంగా గృహాలు, వ్యాపార సంస్థలకు జరిగిన ఆస్తి నష్టాలను అంచనా వేసేందుకు 1700 బృందాలను ఏర్పాటుచేసి ప్రత్యేక యాప్ ద్వారా వివరాలను నమోదుచేసేందుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. వరద ముంపు నష్టాలను నమోదు చేసేందుకు ఏర్పాటుచేసిన బృంద సభ్యులకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, భూపరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ఆర్‌పి సిసోడియా నేతృత్వంలో స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కలెక్టర్ సృజన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ భారీ వర్షాలు, వరద ముంపు కారణంగా నష్టపోయిన ప్రతిఒక్కరికీ న్యాయం చేసేందుకు తక్షణమే ఎన్యూమరేషన్ చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారన్నారు. ఆయన ఆదేశాల మేరకు గృహాలు, వ్యాపార సంస్థలకు జరిగిన నష్టాలను నమోదు చేసేందుకు రెవెన్యూ శాఖ, సచివాలయాలకు చెందిన సిబ్బందితో 1,700 బృందాలను ఏర్పాటుచేసి, మూడు రోజుల్లో ప్రత్యేక యాప్‌ద్వారా నష్టాలను నమోదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ముంపు ప్రాంతాల్లో ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సహాయకచర్యలు ఆహారం, తాగునీరు, పాలు, బిస్కట్లు, పండ్లు వంటివి పంపిణీ చేసినట్లు చెప్పారు. మొత్తం 170 సచివాలయాల పరిధిలో 2,32,000 గృహాలతో పాటు ఆయా ప్రాంతాల్లో వాణిజ్య వ్యాపార సంస్థలకు జరిగిన నష్టాలను అంచనా వేయనున్నట్లు తెలిపారు. ఒక్కో ఎన్యూమరేషన్ బృందానికి డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నేతృత్వం వహిస్తారని బృందంలో వార్డు సెక్రటరీ, వాలంటీర్, పోలీస్ ఉంటారని వివరించారు. నష్టాల అంచనా ప్రక్రియను ప్రతి వార్డుకు ఒక ఐఎఎస్ అధికారి, ఒక జిల్లా అధికారి పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. వాస్తవ పరిస్థితులను అంచనా వేసి ప్రతిఒక్క బాధితునికి న్యాయం జరిగేలా నివేదికను సమర్పించాలని బంద సభ్యులను ఆదేశించడం జరిగిందన్నారు.

ఎన్యూమరేషన్ బృందాలకు బాధితులు అందుబాటులో ఉండాలి

వరద ముంపు కారణంగా జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు గృహాలను సందర్శించే ఎన్యూమరేషన్ బృందాలకు సహకరించాలన్నారు. ముంపు కారణంగా కొందరు వారి ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లడం జరిగిందని ముంపు నుంచి బయటపడిన నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు తిరిగి వారి గృహాలకు చేరుకొని గృహాలను శుభ్రపరచుకోవడంతో పాటు నష్టానికి సంబంధించిన వివరాలను బృంద సభ్యులకు వివరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్యూమరేషన్ బృందం ఇంటిని సందర్శించిన సమయంలో ఏదైనా కారణంగా వివరాలు ఇంట్లో లేనందున వివరాలను అందించలేకపోతే వారికి సంబంధించి సచివాలయంలో సెక్రటరీని సంప్రదిస్తే తిరిగి మరోసారి ఇంటిని బృంద సభ్యులు స్వయంగా పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ సృజన వివరించారు.

ఎన్యుమరేషన్ బృందాలకు శిక్షణ ఇస్తున్న కలెక్టర్ సృజన

వరద బాధితుల ఆక్రందనలు వినండి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరు వరద వచ్చి ఏడు రోజులైనా ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో వరద నీటిలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ, ఎప్పటికప్పుడు వాస్తవ సమాచారం అధించడంలో అధికార వ్యవస్థ విఫలమవుతోందని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికీ గ్రౌండ్‌ఫ్లోర్లో నివాసం ఉంటున్న ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇళ్లల్లోని వస్తువులన్నీ నీళ్ళు, బురదతో నిండి పూర్తిగా పాడైపోయాయని, వాహనాలకు వేలాది రూపాయలతో మరమ్మతులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రోజుల తరబడి వనులకు వెళ్లలోని పరిస్థితి వల్ల ప్రజలు ఆర్థికంగా దెబ్బతిన్నారని పేర్కొన్నారు. సుమారు 35 మంది చనిపోయారని తెలుస్తోందని పేర్కొన్నారు. చనిపోయిన జంతు కళేబరాలతో దుర్గంధం రావడంతోపాటు, ప్రజలు రోగాల బారిన పడుతున్నారనీ, జ్వరాల బారిన పడినవారు ఆసుపత్రులకు వెళ్లేందుకు పడరాని పాట్లు పడుతున్నారనీ, ఇదే కొనసాగితే అతిసార ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు, ప్రజాసంఘాలు పెద్దఎత్తున ఆహారం, ఇతర అవసరాలు తీసుకువస్తున్నా, వాటిని కిందిస్థాయి ప్రజల వద్దకు తీసుకెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నా, వాటిని సరిగా వినియోగించుకోవడం లేదనీ. మరోపక్క పంపిణీకి వాహనాలు లేక అనేక సంస్థలు, ప్రజాసంఘాల వారు తెచ్చిన సామాగ్రి వధా అయిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వాహనాలు ఇస్తే, తమ కార్యకర్తల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేస్తామని, చెత్తా, చెదారం తొలగిస్తామని సిపిఎం, ప్రజాసంఘాలు జిల్లా అధికారులను కోరినా ఎటువంటి స్పందనలేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, వివిధ రాజకీయ పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులకు వాహనాలు, పరికరాలు అందచేయాలని కోరారు. శుక్రవారం బుడమేరు వరద మరో 2 అడుగులు పెరగడం ప్రజలను ఆందోళనకు గురిచేసిందని తెలిపారు. అధికారులు ప్రజలకు ఎప్పటికప్పుడు వాస్తవ సమాచారం అందించాలని కోరారు. ఇన్ని పరిమితుల మధ్య కూడా గత ఆరు రోజులుగా సిపిఎం కార్యకర్తలు నీటిలోనే ఆహారం, మంచినీరు, ఇతర నిత్యావసరాలను మోసుకుంటూ వెళ్లి బాధితులకు పంపిణీ చేస్తున్నారని, చెత్తను తొలగిస్తున్నారని తెలిపారు. బాధితులకు ఆహారం పంపిణీ కేంద్రం, వైద్య శిబిరం ఏర్పాటు చేశారని తెలిపారు. ఎప్పటికప్పుడు మారుతున్న ప్రజావసరాలను గమనించి వారిని ఆదుకోవాలని, నిత్యావసరాలు, బియ్యం, కూరగాయలు, గ్యాస్, పాలు అందించడంతో పాటు, వాహనాల మరమ్మతులకు సహాయంతోపాటు వరద నీటిని అరికట్టేందుకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.